# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 60 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | శుక్రవారం | 30-5 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# యువత బాధ్యత నాదే

## అందరి సంక్షేమమే లక్ష్యం




- మరో రెండేళ్లలో భూ సమస్యలు పరిష్కారం
- మహానాడు ముగింపు సభలో చంద్రబాబు
- భారీగా తరలి వచ్చిన టిడిపి శ్రేణులు

**(మహానాడు ప్రాంగణం, కడప) మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలోని యువతను అభివృద్ధిలోకి తీసుకువచ్చే బాధ్యత తనదే అని తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. మూడు రోజుల పాటు కడపలో జరిగిన మహానాడు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభకు పెద్దసంఖ్యలో టిడిపి శ్రేణులు తరలివచ్చాయి. బహిరంగ సభ నిర్వహించిన ప్రాంగణం కిక్కిరిసి పోయింది. సభా వేదికకు దారి తీసే రోడ్లన్నీ టిడిపి కార్యకర్తలతో నిండిపోయాయి.



-మిగతా 2 లో



### 2న అసైన్డ్ భూములకు
## పట్టాల పంపిణీ


- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం,** జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే

-మిగతా 2 లో

### వరుస సంక్షోభాలతో బెంగాల్
# సతమతం

### ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా



- రాష్ట్రంలో నిర్మమత ప్రభుత్వం నడుస్తోంది
- ఇటీవల అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ
- ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు
- బెంగాల్ ర్యాలీలో మమతపై విరుచుకుపడ్డ మోడీ

**కోల్‌కతా, మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని

-మిగతా 2 లో



## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

- మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
- మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

**న్యూఢిల్లీ,** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా

-మిగతా 2 లో



### గుండెధైర్యం ఉన్నవారే
## యుద్ధాన్ని గెలిపిస్తారు

- పాక్‌తో యుద్ధం అర్థంతరంగా ఎందుకు ఆపారు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు
- యుద్ధం ఆపితే అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు
- ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు
- జైహింద్ ర్యాలీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

**మేడ్చల్, మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలను కున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర

-మిగతా 2 లో



### నీచ రాజకీయాలు చేసే అలవాటు
## బీజేపీకి లేదు

- పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పదినెల్లో రేవంత్ ముంచాడు
- బీఆర్ఎస్ విలీనంపై తనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటల రాజేందర్ వెల్లడి

**హైదరాబాద్, మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నీచ రాజకీయాలు చేసే అలవాటు బీజేపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల

-మిగతా 2 లో

## గద్దర్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ చిత్రంగా కల్కి



- ఉత్తమ నటుడు : అల్లుఅర్జున్, ఉత్తమ నటి నివేదా థామస్, ఉత్తమ దర్శకుడు: నాగ్ అశ్విన్

**హైదరాబాద్, మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న గద్దర్ ఫిల్మ్ అవార్డులలో 2024 సంవత్సరానికి తొలి ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898ఏడీ' చిత్రం నిలిచింది. ఉత్తమ నటుడిగా 'పుష్ప2ః చిత్రానికి అల్లుఅర్జున్, ఉత్తమ

-మిగతా 2 లో

### కోర్టులో ట్రంప్‌కు
## భారీ ఎదురుదెబ్బ

- అధ్యక్షుడికి సుంకాలు విధించే అధికారాల్లేవ్..




**అమెరికా** రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'లిబరేషన్ డే' పేరుతో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలపై భారీస్థాయిలో సుంకాలు విధించారు . అయితే, ఈ సుంకాల విషయంలో అధ్యక్షుడు ట్రంప్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ట్రంప్ టారిఫ్‌లు అమలుకు యూఎస్ ట్రేడ్ కోర్టు బ్రేకులు వేసింది. టారిఫ్‌లు విధించే అధికారాలు ట్రంప్‌కు లేవని తేల్చి చెప్పింది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం కింద అధ్యక్షుడికి ప్రపంచదేశాలపై ఆర్థిక ఆంక్షలు

-మిగతా 2 లో

### కల్వకుంట్ల కుటుంబలో
# రాజకీయ తుఫాన్

- బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్రలు
- తనపై లేనిపోని కథనాలు..పెయిడ్ ఆర్టికల్స్
- కొందరు నేతలు పనిగట్టుకుని విమర్శలు
- కేసీఆర్ మాత్రమే మా నాయకుడు
- నా జోలికి వస్తే...నేనసలే మంచిదాన్ని కాదు
- కేటీఆర్ లక్ష్యంగా నిప్పులు చెరిగిన సోదరి కవిత




**మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్): హైదరాబాద్,** కెసిఆర్ కుటుంబ రాజకీయం ముదరి పాకాన పడింది. రాజీకయ తుఫాన్ చెలరేగింది. తీవ్ర వాయుగుండంగా మారింది. తీరం ఎక్కడ ఎలా దాటుతుందో కానీ..అలజడి సృష్టిస్తోంది. గాలిబుడగలా ఉన్న ఐక్యత పేలింది. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ హైజాక్ చేసి గుప్పిట్లో పెట్టుకున్న తీరుపై సోదరి కవిత బాంబు పేల్చారు. కెసిఆర్ నాయకత్వం తప్ప ఎవరి నాయకత్వాన్ని అంగీకరించేది

-మిగతా 2 లో

# యువత బాధ్యత నాదే

(మొదటి తరువాయి)

ప్రసంగంలో ఈ విషయాన్ని చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'అన్ని దారులు కడపకే దారి తీశాయి. తరలివచ్చిన శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడపలోని ప్రతి గడపలోనూ మార్పు కనిపిస్తోంది' అని అన్నారు. మహానాడు నిర్వహణలోనూ, విజయవంతం చేయడంలోనూ యువతే కీలకపాత్ర పోషించారని చెప్పిన ఆయన యువతే తన బలమని, వారిని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని చెప్పారు. యువశక్తికి అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారని తాను బలంగా నమ్ముతానని చెప్పారు. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉపాధి కల్పించడంతో పాటు వర్క్ ఫ్రమ్ హోం అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. మహానాడులో తీర్మానించిన ఆరు శాసనలతో నూతనత్వాన్ని, కొత్త నాయకత్వాన్ని ముందుకు తీసుకువచ్చినట్లు చెప్పారు. రాబోయే రెండేళ్ల కాలంలో (వచ్చే మహానాడు నాటికి) రాష్ట్రంలో భూ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం భూమిని కేంద్రంగా చేసుకుని పెద్దఎత్తున దుర్మార్గాలకు పాల్పడిందన్నారు. . పేదలను దోచుకునేందుకు 22ఎను అస్త్రంగా చేసుకున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తెచ్చామన్నారు. అభివృద్ధి సంక్షేమం-సంపద సృష్టి నిరంతరం చేస్తూ మెరుగైన జీవన ప్రమాణాలు అందిస్తామని చెప్పారు. 64 లక్షల మందికి రాష్ట్రంలో పింఛన్లు ఇస్తున్నామని, ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిచామన్నారు.

**క్లీన్, పాజిటివ్, ప్రోగ్రెసివ్ పాలిటిక్స్**

ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో రాష్ట్రంలో క్లీన్, పాజిటివ, ప్రోగ్రెసివ్ పాలిటిక్స్‌కు నాంది పలకాలని అన్నారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదమని చెప్పారు. అటువంటి వారిని రాష్ట్రనుండి తరిమికొట్టాలన్నారు. అధికారం కోసం టిడిపి పుట్టాలేదని, ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతమన్నారు. ఒక్కో ఇటుకా పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్ నిర్మించే యజ్ఞం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సి వర్గీకరణకు ఉమ్మడి రాష్ట్రంలో నాంది పలికింది తామేనన్నారు. టిడిపి అంటేనే బిసిల పార్టీ అని, వారే పార్టీకి వెన్నుముక అని పేర్కొన్నారు. వారి రాజకీయ,ఆర్థిక, సామాజిక, అభ్యున్నతికి ఎప్పుడూ పెద్దపీట వేస్తామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఢిల్లీలో పరపతి పెరిగిందని చెప్పారు. కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 2027 డిసెంబర్‌లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తనదేనని ప్రకటించారు. విశాఖస్టీల్ సెంటిమెంట్ కాపాడినట్లు, రైల్వేజోన్ ఏర్పాటయ్యేలా చూసినట్లు చెప్పారు. జూన్ 21న విశాఖలో 5 లక్షలతో యోగా చేయబోతున్నారని, ఇది ప్రపంచ రికార్డు అని వెల్లడించారు

# వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

(మొదటి పేజి తరువాయి)

అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జీకి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ- ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదని మోదీ దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్టయిక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు.

# గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు

(మొదటి తరువాయి)

అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కల్వకుంట్ల కుటుంబలో రాజకీయ తుఫాన్

(మొదటి తరువాయి)

లేదని సోదరుడు కెటిఆర్‌కు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీని ఇష్టారీతిన నడుపుతూ...బిజెపికి గొడుగు కిందకు చేరుస్తు న్నారంటూ మండిపడ్డారు. వందిమాగధులతో విమర్శలు చేయిస్త ఊరుకునేది లేదని ఘాటు హెచ్చరికలు చేశారు. తనను సవాల్చేయాలనకుంటే ఉఫ్‌న ఊదేస్తానని హెచ్చరించారు. ట్విట్టర్ రాజకీయాలను సహించేది లేదని తేల్చారు. మొత్తంగా అన్న కెటిఆర్‌పై కవిత యుద్ధం ప్రకటించారు. పట్టుతప్పుతున్న పార్టీని కాపాడుకోవడమే తన లక్ష్యమని చెప్పకనే చెప్పారు. ఈ మేరకు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కవిత మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తనకు నీతులు చెబుతోన్న బీఆర్‌ఎస్ పార్టీ నేతలు.. తెలంగాణ ప్రయోజనాలపై దృష్టి పెట్టాలంటూ సూచించారు. కేసీఆర్ నీడలో పని చేస్తోన్న వారు.. తనపై ప్రతాపం చూపిస్తున్నారంటూ మండిపడ్డారు. బీఆర్‌ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని ఆమె తెలిపారు. తాను జైలులో ఉన్నప్పుడే కుట్ర మొదలైందన్నారు. ఇంటి ఆడబిడ్డపై



పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా అని పరోక్షంగా కెటిఆర్ మండిపడ్డారు. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని తెలిపానని అన్నారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని, తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని మండిపడ్డారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని మండిపడ్డారు. తన జోలికి వస్తే బాగుండదని అంటూనే తానసలే మంచిదానిని కాదన్నారు. కేసీఆర్‌ను తామే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారని, కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు..అని ప్రశ్నించారు. తనపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదని, ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేశారని ప్రశ్నించారు. తాను వాళ్లలా చిల్లర రాజకీయాలు చేయనని, హుందాగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని, కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కన పెట్టడం లేదని అన్నారు. బీఆర్‌ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని, పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనని నిర్మొహ మాటంగా తేల్చేసారు. మా నాన్నకు తాను లేఖ రాస్తే తప్పేంటి? అయినా నీకు నొప్పి ఏందిరాబయ్? అంటూ ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత తన అన్న కెటిఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదన్నారు. దమ్ముంటే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీపై మీ ప్రతాపం చూపించాలంటూ ఈ సందర్భంగా పార్టీ నేతలకు ఆమె సవాల్ విసిరారు.

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

(మొదటి తరువాయి)

పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాల్లో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదు... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

(మొదటి తరువాయి)

వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

## గద్దర్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ చిత్రంగా కల్కి

(మొదటి తరువాయి)

నటిగా '35 చిన్న కథ కాదు' చిత్రానికి నివేదాథామస్ ఎంపికవ్వగా, ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి 2898ఏడీ) అవార్డును దక్కించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గద్దర్ ఫిల్మ్ అవార్డుల విజేతల వివరాలను గురువారం జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ ప్రకటించారు. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజుతో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ అవార్డుల కోసం మొత్తం 1248 నామినేషన్లు రాగా, వాటిని పరిశీలించిన అనంతరం అవార్డు గ్రహీతల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ, 'కొత్తవారికి, చిన్న సినిమాలకు తగిన గౌరవం దక్కిందని భావిస్తున్నాను. ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనివ్వడం వల్లే అవార్డుల ఎంపిక పారదర్శకంగా జరిగింది. ఈ అవార్డుల ఎంపికలో కమిటీ సభ్యులు ఎంతగానో సహకరించారు. అవార్డుల కోసం ఎన్నో మంచి చిత్రాలు వచ్చాయి. అలాగే నవతరం దర్శకులు చక్కటి కథలను ఎంపిక చేసుకోవడం అభినందనీయం' అని అన్నారు. 'కల్కి', 'లక్కీభాస్కర్'కు అవార్డుల పంట ప్రభాస్ హీరోగా నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి నాలుగు అవార్డులు దక్కాయి. తొలి ఉత్తమ చిత్రం అవార్డును ఈ సినిమా పొందింది. అలానే ఈ చిత్ర దర్శకుడు నాగ అశ్విన్ ఉత్తమ దర్శకుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఇదే చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ అద్నితిన్ జిహానీ చౌదరి, కాస్ట్యూమ్ డిజైనర్ అర్చనా రావ్, అజరు కుమార్ అవార్డ్స్ దక్కించుకున్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌లో నాలుగు అవార్డులు అందుకున్న మరో చిత్రం 'లక్కీ భాస్కర్'. ఈ సినిమా తృతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. అలానే ఈ సినిమాకు స్క్రీన్ ప్లే సమకూర్చిన వెంకీ అట్లూరి బెస్ట్ స్క్రీన్ ప్లే రైటర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఇదే చిత్రానికి ఎడిటర్ నవీన్ నూలికి అవార్డు లభించింది. హీరో దుల్కర్ సల్మాన్‌ను స్పెషల్ జ్యూరీ అవార్డుకు ఎంపిక చేశారు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ 31 వరకు ఏడాదికి ఒక ఉత్తమ చిత్రానికి గద్దర్ ఫిల్మ్ అవార్డును ఇవ్వనున్నారు. తెలుగు చిత్రాలతోపాటు ఉర్దూ చిత్రాలకూ అవార్డుల్లో ప్రాధాన్యతనిచ్చారు. మురళీమోహన్ జ్యూరీ చైర్మన్‌గా ఉన్న ఈ అవార్డులను త్వరలోనే ప్రకటిస్తామని దిల్ రాజు తెలిపారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులతో పాటు ఎన్టీఆర్ జాతీయ అవార్డు, పైడి జయరాజ్ జాతీయ అవార్డు, రఘుపతి వెంకయ్య అవార్డు, బి.ఎన్.రెడ్డి, నాగిరెడ్డి చక్రపాణి, టి.ఎల్. కాంతారావు అవార్డులను కూడా ప్రకటించాల్సి ఉంది. వాటిని కూడా త్వరలో ప్రకటించబోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ అవార్డు ప్రదానోత్సవం జూన్ 14న జరుపనున్నారు.

## కోర్టులో ట్రంప్‌కు భారీ ఎదురుదెబ్బ

(మొదటి తరువాయి)

విధించే అధికారం ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. విచారణ సమయంలో 'భారత్-పాక్ ఉద్రిక్తతల అంశాన్ని ట్రంప్ సర్కారు ప్రస్తావించగా.. కోర్టు దాన్ని తోసిపుచ్చింది. అధ్యక్షుడికి ఉన్న టారిఫ్ అధికారాలను సమర్థించాలని ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. చట్టపరంగా ఎదురైన ఈ సవాల్.. చైనాతో వాణిజ్య సంధిని మార్చేస్తుందని, భారత్-పాక్ మధ్య ఘర్షణలను పెంచుతుందని అధికారులు వాదించారు. "టారిఫ్ అధికారం వల్లనే ఇటీవల భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ట్రంప్ సాధించగలిగారు" అని కోర్టుకు తెలిపారు. సుంకాలకు సంబంధించి ప్రస్తుతం అనేక దేశాలతో చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ సర్కారు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. ఈ ట్రేడ్ డీల్స్‌ను ఖరారు చేసుకునేందుకు జులై 7 వరకు గడువు ఉందని, అప్పటివరకు దీన్ని చాలా సున్నితమైన అంశంగా పరిగణించాలని కోర్టును కోరింది. అయితే ట్రంప్ అడ్మిస్ట్రేషన్ చేసిన అన్ని వాదనలను కోర్టు తిరస్కరించి

## నీచ రాజకీయాలు చేసే అలవాటు బీజేపీకి లేదు

(మొదటి తరువాయి)

రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు. భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు.

(మొదటి త

## తేదీ: 2025 మే 30, శుక్రవారం




మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
తిథి: చతుర్థి (మే 29, ఉదయం 11:18 నుండి మే 30, రాత్రి 9:23 వరకు)
నక్షత్రం: పునర్వసు (మే 29, రాత్రి 10:38 నుండి మే 30, రాత్రి 9:29 వరకు)
సూర్యోదయం: ఉదయం 5:45
సూర్యాస్తమయం: సాయంత్రం 6:42
చంద్రోదయం: ఉదయం 6:25
చంద్రాస్తమయం: రాత్రి 8:48

**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:08 నుండి 4:56 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:47 నుండి 12:39 వరకు
అమృతకాలం: సాయంత్రం 7:10 నుండి 8:42 వరకు

**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 10:36 నుండి మధ్యాహ్నం 12:13 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:27 నుండి సాయంత్రం 5:05 వరకు
గులిక కాలం: ఉదయం 7:22 నుండి 8:59 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:20 నుండి 9:12 వరకు
మధ్యాహ్నం 12:39 నుండి 1:31 వరకు
వర్జ్యం:
ఉదయం 10:03 నుండి 11:34 వరకు
ఉదయం 5:22 నుండి 6:57 వరకు

# చలో వరంగల్ విజయవంతం చేద్దాం

-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కీ ఘన స్వాగతం పలకడానికి సిద్ధం కండి
-ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహేశ్వరం మండల్ ఇన్చార్జి బక్కని. రవి మాదిగ
- ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ
-ఈ నెల 31 న ఛలో వరంగల్ రైల్వే స్టేషన్...



**మహేశ్వరం,మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రం లోని ఎమ్మార్పీఎస్ నాయకులు... పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి ...ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ మాదిగ మహేశ్వరం మండలం అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ ఎర్ర గణేష్ మాదిగ మహేశ్వరం మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి మహేశ్వరం మండలం నుండి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని మరియు అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. కులం పేరు చెప్పుకోవడానికి భయపడే స్థాయి నుండి మాదిగ పేరు పక్కన పద్మ శ్రీ తీసుకొచ్చిన మహనీయుడు పల్లెలో పలకరింపుకి రాష్ట్రపతి భవన్ లో బలంగా పలకరించిన గనుడు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి ఘనస్వాగతం పలుకుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ... ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్మాడ అర్జున్ మాదిగ, బక్కని అశోక్ మాదిగ,ఎర్ర శేఖర్ మాదిగ, తిరుమలి కృష్ణ మాదిగ,ఎర్ర నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల మైలారం రాచులూరు గ్రామాలలో.. లబ్ధిదారులకు పట్టలు అందజేసిన దేప భాస్కర్ రెడ్డి

-ఆకుల మైలారం గ్రామంలో 51 అలాగే రాచలూరు గ్రామంలో 35 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేసి ముగ్గు పోయించడం జరిగింది



**మహేశ్వరం,మే29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని ఆకులమైలరం గ్రామంలో 51 ఇండ్లు మరియు రాచలూరు గ్రామాలలో 35 ఇండ్లకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి అనంత రం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ ,సరికొండ మల్లేశ్,సరికొండ జగన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్దేకర్ సురేందర్,దాంతోజు నరసింహ చారి,శ్రీశైలం,గుర్రం బాబు ,రావుల సురేష్,అశోక్ ,చంద్రయ్య ,రాజు మాజీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి,రావుల జంగయ్య,గుర్రం యాదయ్య,ఆలం శ్రీకాంత్ ,రావుల సత్యం,గుర్రం,రజినీకాంత్ ,పాల రాజు ,గొరిగె పవన్,గుర్రం శివ ,పాండు,మల్లేష్,అమరీందర్శివ,గండు సూరి,సత్యం,నరసింహా ,వెంకటేష్ ,లాడే శ్రీశైలం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడీని అరికట్టి అనుమతిలేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి


-టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్



**రాజేంద్రనగర్,మే29(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆరంగర్ లో కార్యాలయం సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు,బట్టలు,పెన్నులను విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తారు. వాటిపై చర్యలు తీసుకునే విధంగా దానిపైన వెంటనే టాక్స్ ఫోర్స్ వేసి ప్రవేట్ స్కూల్ లను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని . పేద మధ్య తరగతి ప్రజలను మభ్యపెట్టి లక్షల రూపాయలు ఫీజులను దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్. టీఎస్ఎస్ఓ రాష్ట్ర కోదిఆర్డినేటర్ కర్రే సుదర్శన్,టీఎస్ఎస్ఓ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్,టీఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు.సుధాకర్ సంపత్,,గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి అలియాస్ భూమిక కు నివాళులర్పించిన కానం ప్రేమ్ కుమార్ గౌడ్

-విజయలక్ష్మి అలియాస్ భూమిక కు వేముల్నర్వ గ్రామంలో కుటుంబ సభ్యుల ఘన నివాళి



**కేశంపేట్ మే29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఈ నెల 21 నా ఛాతీష్గడ్ నారాయణపూర్ లో జరిగిన ఎన్కౌంటర్ లో కేశంపేట మండలం వేణుల్నర్వ గ్రామానికి చెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతిచెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని తీసుకురావటానికి కుటుంబ సభ్యుల చేసిన ప్రయత్నాలు కూడా చూసాము. ఆఖరికి పోలీసులు ఆ శవాన్ని ఇవ్వకుండా వాళ్ళే అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని మంటగలిపిన ఘటన కూడా చూసాము. వీటిని వ్యతిరేకిస్తూ షాద్ నగర్ లో ప్రజాసంఘాల నిరసనలు కూడా జరిగాయి.. విజయలక్ష్మి అలియాస్ భూమిక శవాన్ని తీసుకురాలేక కనీసం ఆఖరి చూపు కూడా చూసుకోకుండా బాదాప్త హృదయాలతో తిరిగి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులు ఈరోజు ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, నరేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, వన్నాడ శివ గౌడ్ , సాయి కిరణ్ గౌడ్ బంధు మిత్రులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి!

-విప్రో యాజమాన్యాన్ని తీరును ఖండించిన నడికుడ శివ.
-కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ



**మహేశ్వరం,మే29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండల కేంద్రంలో.. విప్రో కంపెనీ నిర్వహణ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టియుసి కార్మిక శాఖ మహేశ్వరం అధ్యక్షుడు నడికుడ శివ.విప్రో సంస్థలో పని చేస్తున్న కార్మికులు వేతన పెంపు కోసం విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో,యాజమాన్యం పట్ల అన్యాయంగా వ్యవహరించి,ఉద్యోగాల నుండి తొలగించిందని ఆయన పేర్కొన్నారు.ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన నడికుడ శివ,వేతన పెంపు అడగడమే ఏ కర్మచర్యనా? కార్మికుల హక్కుల కోసం మాట్లాడిన వారిని తొలగించడం మానవత్వానికి,శ్రమ చట్టాలకు విరుద్ధం.బాధితులను వెంటనే తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరుతున్నాం.లేకపోతే కార్మిక సంఘాల పరమైన పోరాటం తప్పదు,అని హెచ్చరించారు.అతను మాట్లాడుతూ, ప్రతి కార్మికునికి న్యాయం జరగే వరకు ఐఎన్ టియుసి వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు.కార్మికుల ఐక్యతే బలమని, అందరూ సంఘటితంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిత్యాన్నదానానికి 50 వేలు విరాళం

**(నెల్లూరు జిల్లా, రాపూరు) మే29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మీ నృరిసింహ స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న, శాశ్వత నిత్యాన్నదానానికి పథకానికి గురువారం దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, వారి ధర్మపత్ని రాధా రాణి పేరుమీద 50,000 రూపాయల విరాళంను దేవస్థానం సిబ్బందికి అందచేశారు. అనంతరం ప్రభాకర్ శ్రీవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన చెవెళ్లే ఎమ్మెల్యే కాలే యాదయ్య

-శంకర్ పల్లి లో కోటి 60 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**చేవెళ్ల,మే29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో గురువారం రూ.కోటి 60 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

## 24 ఏళ్ల యువతి అదృశ్యం

-శంషాబాద్ కు సర్టిఫికెట్స్ తీసుకొస్తా అని ఇంటికి రాకపోవడంతో పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**మహేశ్వరం,మే29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జెల్ పల్లి పహాడీ షరీఫ్ పోలీస్ పరిధిలోని జల్పల్లి గ్రామానికి చెందిన బామండ్ల భవాని (24) అనే యువతి అదృశ్యం.బుధవారం ఉదయం 9 గంటల సమయంలో గౌతమి కళాశాల, శంషాబాద్‌కు సర్టిఫికెట్లు తీసుకునేందుకు వెళ్లిన యువతి తిరిగి ఇంటికి రాలేదని తల్లి బామండ్ల బాలమణి ఫిర్యాదు చేశారు.యువతి ఫోన్ స్విచ్ ఆఫ్‌గా ఉండగా,బంధువుల వద్ద వెతికినప్పటికీ సమాచారం లభించలేదని తెలిపారు.ఆమెను ఓ మహేష్ అనే యువకుడు తీసుకెళ్లి ఉండవచ్చన్న అనుమానంతో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.యువతి ముఖ ఆకారం ఓవల్,రంగు తెలుపు,ఎత్తు 5.2 అడుగులు,తెలుగు మాత్రమే మాట్లాడగలదని తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మామిడిపల్లి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న లాల్ సతీష్ గౌడ్



**శంషాబాద్,మే 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం మామిడిపల్లి గ్రామస్తులకుకి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ సతీష్ గౌడ్,,కళ్లెం నరేష్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ లాల్ విజయ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంఖల భాస్కర్ బేబీ పవన్ కుమార్, ఎల్ రితికా, ఇన్సంపల్లి రాజు మమత .

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
-ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ పి. వెంకట్రాం రెడ్డి
-అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం, ఉద్యమకారులకు 250 గజాల స్థలం పై సానుకూల స్పందన
-మిగతా డిమాండ్లపై ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ
-ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారులు



**షాద్ నగర్, మే 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశ లు పోరాడి సాధించుకున్న ఉద్యమకారుల విషయంలో ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాలూకా చైర్మన్ పి వెంకట్రాంరెడ్డి తదితర నాయకులు ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఆయా సమస్యలకు సంబంధించిన డిమాండ్లను వినతిపత్ర రూపంలో సమర్పించారు. ఉద్యమకారుల డిమాండ్లను వెంకటరామిరెడ్డి వివరిస్తూ.. నియోజక వర్గ కేంద్రంలో అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలి. ఉద్యమ కారుల అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఉద్యమ కారుల కుట్టుంబాలకి 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. ఉద్యమ కారుల కొరకు రాష్ట్ర స్థాయిలో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. ఉద్యమకారులకు గౌరవ వేతనం ఇవ్వాలి. ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వినతి పత్రం ద్వారా చైర్మన్ వెంకటరామిరెడ్డి కోరారు.

దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శంకర్ అమరవీరుల స్థూపం తెలంగాణ తల్లి విగ్రహం ఉద్యమకారులకు 20050 గజాల స్థలం పై సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు వెంకట్రాం రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ గౌడ్, బాలు నాయక్, జాంగారి రవి, రవి కుమార్ గౌడ్, జాంగారి నర్సింహులు, అదెట్ల రాజు,మేకల వెంకటేష్, సుధాకర్, న్యాయవాది వాహేద్ ఘోరీ,విఠల్, రవుఫ్, సింగపగ శివ కుమార్, కాకునూర్ శివ రాములు, మహేందర్, ప్రసాద్, సురేష్, రజకమల్లేష్, తిగపూర్ సాయిలు, మెటే శ్రీనివాసులు, ఎల్లోజీ తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రిని కలిసిన మహబూబ్‌నగర్ జిల్లా శాసనసభ్యులు



**హైదరాబాద్, మే 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ రాష్ట్రానికి విద్యా రంగంలో మరింత ముందడుగు -బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటీ కొత్త క్యాంపస్ మహబూబ్‌నగర్‌కు రాబోతుంది. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన శాసనసభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన ఈ సమావేశంలో యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, వీర్లపల్లి శంకర్,వాకిటి శ్రీహరి, జనంపల్లి అనిరుధ్ రెడ్డి, చిట్టెం పర్ణికా రెడ్డి, తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని కలిసి, కొత్త క్యాంపస్ మహబూబ్‌నగర్ విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

## చదరంగం క్రీడాకారులకు ప్రత్యేక శుభవార్త

-చిన్నారి బాలబాలికలకు చదరంగం పోటీల నిర్వహణ
-షాద్ నగర్ టౌన్ లెవెల్ రెండవ చదరంగం పోటీలు
-పతంజలి యోగ సెంటర్ వేదికగా చదరంగం పోటీల నిర్వహణ




**షాద్ నగర్, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

చదరంగం అనేది ఒక అద్భుతమైన ఎత్తుకు పైఎత్తులు వేసే ఆట. చదరంగం ఆట ద్వారా మానసిక శక్తి పెరుగుతుందని చాలామంది అభిప్రాయం. అలాంటి మానసిక శక్తి వినిపించే చదరంగం ఆటకు సంబంధించి షాద్ నగర్ లో టౌన్ లెవెల్ రెండవ చదరంగం పోటీలు నిర్వహించనున్నారు. ఈ చదరంగం పోటీలలో 7, 9, 11, 13, 15, 17 సంవత్సరాల వయసుగల బాలబాలికలు అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కనగల పతాంజలి యోగా సెంటర్ వేదికగా జూన్ 4వ తేదీ బుధవారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, చదరంగం పోటీలలో పాల్గొని తమ అత్యున్నతమైన ప్రతిభను ప్రదర్శించాలని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్ తెలిపారు. అనంతరం గెలిచిన బాలికలందరికి బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని వానరాసి జగన్ తెలిపారు. ఆసక్తికర బాలబాలికలందరూ పైన పేర్కొన్న బ్రోచర్ లో సూచించబడిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తమ సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్ తెలిపారు.

## ఈత,ఖర్జూర మొక్కలు నాటడానికి అందుబాటులో ఉన్నాయి

- ఎక్సైజ్ సీఐ చౌహాన్




**ఆమనగల్లు, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు ఎక్సైజ్ స్టేషనన్ లో ఈత,ఖర్జూర మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడానికి అందుబాటులో ఉన్నట్లు ఎక్సైజ్ సీఐ భాద్యనాథ్ చౌహాన్ తెలిపారు.. సీఐ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవంలో భాగంగా ఈత,ఖర్జూర మొక్కలను నాటే రైతులకు ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆమన్ గల్ మున్సిపల్, మండల పరిధిలో ఉన్న నాలుగు మండలాలు కడ్తాల్,తలకొండపల్లి,మాడ్గుల్ గ్రామాలలో ఉన్న రైతులందరికీ,గౌడ కులస్తులకు,గీత కార్మికులకు ఈత,ఖర్జూర మొక్కలను నాటుకునే వారు ఆమన్ గల్ ఎక్సైజ్ స్టేషన్ కు వచ్చి సంప్రదించాలని కోరారు..

సంప్రదించవలసిన

నెంబర్లు: 8712658742, 9000571671

## 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై అవగాహన సదస్సు





**కల్వకుర్తి, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

కల్వకుర్తి మున్సిపల్ సమావేశ మందిరంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిబ్బందికి,మెప్మా,ఆర్.పి లకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం జూన్ 02 వ తేదీ నుంచి ప్రారంభం కానుంది అని, ప్రణాళిక రూపకల్పనకు వార్డు అధికారులు సంబంధించిన వార్డుల్లో పర్యటించి సమస్యలను గుర్తించాలన్నారు. అనంతరం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం, మురికి కాల్వల శు భ్రత,మొక్కలను నాటి,వాటిని సంరక్షించడం,దోమల నివారణ చర్యలు వంటి పనులను లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో చేయు వీధి దీపాల ఏర్పాటు,మంచి నీటి సరఫరా,ట్రేడ్ లైసెన్సు లు జారీ చేసే విధానం తదితర అంశాలపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ అహ్మద్ షబ్బీర్,మేనేజర్ రాజ కుమారి,సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ శివ,వార్డు ఆఫీసర్లు,మెప్మా,ఆర్.పి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎంఆర్వో కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకులు నారోజు కుమారస్వామి చారి .



**మర్రిగూడ,మే 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

మర్రిగూడ మండలం నూతనగా వచ్చిన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జక్కర్తి శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగా నారోజు కుమారస్వామి చారి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి గురువారం మర్రిగూడ తహసిల్దార్ కార్యాలయంలో కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్రబిజెపి ఓబిసి నాయకులు నారోజు కుమారస్వామి చారి మాట్లాడుతూ గతంలో ఇదే ఆఫీసులో పనిచేసిన అనుభవమున్న ఆఫీసర్ అని ఎన్నో పదవులు పొందుతూ అంచలంచలుగా ఎదుగుతూ జిల్లాలో ఎన్నో తహసిల్దార్ మండల కార్యాలయలో పనిచేసిన అనుభవం ఉన్న ఒక నీతి నిజాయితీతో నిబద్ధత అంకిత భావం కల్గి ప్రజలకు సేవలు అందించారని అన్నారు ,ప్రజలకు సేవలు అందించడంలో ముందు వరుసలో ఉంటారని ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారి యొక్క కష్టాలను సొంత కష్టాలుగా భావించి పని చేస్తారు అని తహసిల్దార్ కార్యాలయానికి వచ్చేటటువంటి ప్రజలకు అండగా ఉంటారని మా మర్రిగూడ మండలానికి ఆయన సేవలు ఎంతో అవసరమని శ్రీనివాసులు గారు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు రాజేందర్ నాయక్ .హనుమాన్ శక్తి జాగరణ మండల్ అధ్యక్షులు జమ్ముల వెంకటేష్ గౌడ్ ,మండల బిజెపినాయకులు పంగ యాదయ్య ,బిజెపి మండల కార్యదర్శి శోభన్ బాబు ,ఆవంచల దామోదర్ ,సతీష్, శ్రీరాం గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయం మూసివేతపై తప్పుడు ప్రచారాలు

- ఈవో వివరణ

**వేములవాడ, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తున్నట్లు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న వార్తలు అవాస్తవమని ఆలయ ఈవో వినోద్ స్పష్టం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఆలయం మూసివేతపై వస్తున్న తప్పుడు ప్రచారాలను భక్తులు నమ్మవద్దు. అధికారిక ప్రకటనలు మాత్రమే విశ్వసించాలి అంటూ వివరించారు. వేములవాడ రాజన్న ఆలయానికి సంబంధించిన ఏవైనా నిర్ణయాలు అధికారికంగా దేవాదాయ శాఖ లేదా ఆలయ అధికారుల నుంచి మాత్రమే వస్తాయి అని పేర్కొంటూ, భక్తులను అపోహలు వ్యాప్తి చేయకుండా ఉండాలని సూచించారు.

## జూరాల ప్రాజెక్టులో 12 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటి విడుదల..



**హైదరాబాద్, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గల జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుతున్నది, ఎగువ ప్రాంతం నుంచి 1 లక్ష క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో జూరాల ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై జూరాల ప్రాజెక్టులో 12 గేట్లను ఎత్తి 82 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు శ్రీశైలం ప్రాజెక్టుకు వదులుతున్నారు. ప్రస్తుతం ఇన్ఫ్లో 82 వేల క్యూసెక్కులు. అవుట్ ఫ్లో 82 వేల క్యూసెక్కులు.

# రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్రం కట్టుబడి ఉంది...

-వరి సహా 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు రైతులకు గుడ్ న్యూస్ లాంటిది.
-బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...



**కరీంనగర్, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతుల సంక్షేమం , అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందని , ఆ దిశలోనే 2014 నుండి పంటల మద్దతు ధరను గణనీయంగా పెంచుకుంటూ వస్తుందని, ప్రస్తుత ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకోవడం , రైతుల పెట్టుబడిపై 50శాతం లాభం ఉండేలా ధరలు పెంచడం రైతులకు గుడ్ న్యూస్ లాంటిదని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధర పెంపు కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించిందని , క్వింటా వరి మద్దతు ధర రూ.69కి పెంచిరూ.2,369గా నిర్ణయించిందని తెలిపారు.2025-26 ఖరీఫ్ సీజన్ కోసం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ (ఎమ్ ఎస్ పి) కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకొని ఆమోదం తెలియజేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వరి సాధారణ, గ్రేడ్ ఏకి క్వింటా రూ.69 పెంపుతో పాటు జొన్నలు క్వింటా రూ. 328 ,సజ్జలు క్వింటా రూ.150,రాగులు క్వింటా రూ.596 మొక్కజొన్న క్వింటా రూ.175 ,కందిపప్పు క్వింటా రూ.450 పెసర్లు క్వింటా రూ.86 ,మినుములు క్వింటా రూ.400 ,వేరుసెనగ క్వింటా రూ.480 పొద్దుతిరుగు క్వింటా రూ.441 ,సోయాబీన్ క్వింటా రూ.436 ,కుసుములు క్వింటా రూ.579 ,ఒలిసెలు క్వింటా రూ.820 ,పత్తి క్వింటా రూ.589 లతో మద్దతు ధర పెరుగుదల జరిగిందన్నారు. సగటు ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రెట్లు మద్దతు ధర పెంపు జరిగిందని పేర్కొన్నారు.

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## నందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం








**యాచారం,మే 29( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చౌదర్పల్లి గ్రామ 1996-97 ఏడవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి ఆనాటి గురువులు హనుమంత్ రెడ్డి ఇరుకుల యాదయ్య, టీచర్ కమలమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి యొక్క గత అనుభవాలు చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషానికి అవధుల్లేని ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిద్దాపురం శ్రీకాంత్, ఎండి షబ్బీర్ ఎల్ ఆనంద్ కొమ్ము ప్రకాష్ రావు అమృత, స్వరూప రాణి నరసింహ, సికిందర్, సంధ్యారాణి సుధారాణి, హైమావతి,స్వప్న రమణమ్మ, సుజాత,బాలమణి నవజ్యోతి, మల్లేష్, శ్రీరాములు,శేఖర్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం చేసిన వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు



**చారకొండ మే 29( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, జూపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహము. గురువారము గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాస్కరరావు యువసేన ఎండి సిరాజ్, సత్తూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ హుండీ ఆదాయ వివరాలు




**వేములవాడ, మే 29(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపుబుధవారం ముగిసింది. 13 రోజుల ఆదాయంగా రూపాయలు 1,44,25,031 సమకూరింది. - బంగారం - 107 గ్రాములు 500 మిల్లిగ్రాములు -వెండి - 7 కిలోలు 900 గ్రాములు హుండీ లెక్కింపు ప్రక్రియకు కార్యనిర్వహణాధికారి వినోద్, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది హాజరై పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లను ఎస్పీఎఫ్, హెూం గార్డు సిబ్బంది పర్యవేక్షించారు. హుండీ లెక్కింపులో శివరామకృష్ణ భజన మండలి సభ్యులు కూడా పాల్గొన్నారు. భక్తుల విశ్వాసానికి నిలువెత్తు సాక్ష్యంగా హుండీ ఆదాయం నెలకొంటోంది.


## నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు



**కల్వకుర్తి, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో టాస్కోర్స్ బృందం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి సురేష్,ఎస్సై మాధవ రెడ్డి కలిసి ఎరువులు, విత్తనాల డీలర్ దుకాణాలల్లో గురువారం తనిఖీలు నిర్వహించి,స్టాక్ రిజిస్టర్లను,నిల్వలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ రైతులు ప్యాకెట్ లలో ఉన్న విత్తనాలనే కొనుగోలు చేసి,రసీదు పొంది భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉండే రైతులు వ్యవసాయశాఖ ద్వారా లైసెన్సు లేకుండా వ్యాపారం చేసుకుని వారి వద్ద కొనుగోలు చేయొద్దు అని చెప్పారు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరిక చేశారు.

# పేరుకే స్మార్ట్ సిటీ - అంధకారంలో కరీంనగర్!





### వీధిదీపాల నిర్లక్ష్యం వర్షాకాలానికి పెను ప్రమాదంగా మారనుందన్న దేవిశెట్టి నవీన్‌కుమార్



**కరీంనగర్, మే 29 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ నగరపాలక సంస్థ నిర్వాకం కారణంగా నగరం చీకటి కింద మూసుకుపోతోంది. ప్రజల భద్రతకే ముప్పుగా మారిన వీధిదీపాల సమస్య తక్షణ పరిష్కారానికి నోచుకోక ప్రజలు గట్టి ఇబ్బందులకు లోనవుతున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో రాత్రిళు గా రాకపోకలు ప్రమాదకరంగా మారిన పరిస్థితుల్లో, వర్షాకాలం కేవలం పది రోజుల్లోనే మొదలుకానుండటంతో సమస్య మరింత తీవ్రతరమవుతుందని సామాజిక కార్యకర్త దేవిశెట్టి నవీన్‌కుమార్ హెచ్చరించారు. ఈ ఏడాది మార్చిలో ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) సంస్థతో నగరపాలక సంస్థకి ఉన్న ఒప్పందం ముగియడంతో నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్థంగా మారిపోయిందని ఆయన ఆరోపించారు. సంస్థకు బకాయిలు పెరగడంతో పాత వీధిదీపాల సరఫరా నిలిచిపోయింది. మరమ్మతులు లేకపోవడంతో పని చేయని బల్బులు మారకుండా అలాగే మిగిలిపోతున్నాయని, కొన్ని చోట్ల పగలు వెలిగే లైట్లు విద్యుత్ వృథాకి దారితీయడమే కాక, నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యాన్ని చాటుతున్నాయని చెప్పారు. కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు ఐదు గ్రామాలు కరీంనగర్ నగరపాలక పరిధిలో విలీనమైనప్పటి నుంచి వీధిదీపాల సమస్య మరింత పెరిగిందన్నారు. పాత గ్రామపంచాయతీ శాసనంలో అమర్చిన దీపాలు ఇప్పటికీ ఎల్ఈడి రూపంలోకి మారకపోవడం, వర్షాలు మొదలైతే అవి పని చేయకపోవడం, సదుపాయాల తక్కువతనాన్ని స్పష్టంగా నిరూపిస్తున్నదన్నారు. కొత్తగా కనీసం 3 వేల వీధిదీపాలు అవసరమవుతాయని, అయితే వాటిని ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ శాఖ టెండర్లను పిలవకపోవడం అభాసుపాలుగా ఉందని విమర్శించారు. స్మార్ట్ సిటీ పథకం పేరుతో ప్రత్యేక స్తంభాలు వేసి వేలాది రూపాయల వ్యయంతో ఎల్ఈడి దీపాలు అమర్చినా, అవి బహుళ ప్రాంతాల్లో వెలగకపోవడం పాలకుల అప్రమత్తతను ప్రశ్నిస్తున్నదన్నారు. పట్టణంలో 540 పైగా సీసీఎంఎస్ బాక్సులు ఉన్నప్పటికీ సగానికి పైగా సెన్సర్లు పని చేయడం లేదన్నారు. టైమర్ల ద్వారా నియంత్రితంగా వెలిగే వీధిదీపాలు మరమ్మతుల తడబాటు వల్ల కొన్ని చోట్ల పగలు వెలుగుతూ విద్యుత్తును వృథా చేస్తున్నాయని, ఇవన్నీ సమగ్ర పర్యవేక్షణ లేకపోవడం వల్లేనని మండిపడ్డారు. హౌసింగ్ బోర్డు కాలనీ, గాంధీ రోడ్డు నుంచి వైశ్యభవన్ వరకు, అశోక్‌నగర్, కాపువాడ, మారుతీనగర్, విద్యానగర్ వంటి ప్రాంతాల్లో వీధిదీపాలు పూర్తిగా పనిచేయక ప్రజలు అంధకారంలో నడవాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. నగరపాలక సంస్థ గుత్తేదారులపై పర్యవేక్షణ లేకుండా వారి సౌలభ్యాలకే అవకాశం కల్పించిందని, వారికి బిల్లులు చెల్లించిన తర్వాత పనులపై పట్టించుకోవడం లేదని మాజీ కార్పొరేటర్లు చెబుతున్న వాస్తవాలను ప్రస్తావించారు. ప్రజలు చీకట్లో నడవాల్సిన పరిస్థితి అనేది ఓ అభివృద్ధి శూన్యతకు నిదర్శనమని, వర్షాకాలం ముందు లోపాలను సరిదిద్దకపోతే నగరం చీకట్లో మునిగిపోతుందని హెచ్చరించారు. తక్షణమే సమగ్రంగా టెండర్లను పిలిచి, తగిన సంస్థకు బాధ్యతలు అప్పగించి వీధిదీపాల సమస్యను పరిష్కరించాలని దేవిశెట్టి నవీన్‌కుమార్ మున్సిపల్ అధికారులను కోరారు. ప్రజలను అంధకారంలో నెట్టివేయకుండా వెలుగులోకి తీసుకురావాలన్నదే తన స్పష్టమైన డిమాండ్‌గా తెలిపారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు జీవితకాల జైలు శిక్ష ,జరిమాన విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

-జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికి శిక్షలు తప్పవు..
-ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు
-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్


నిందితురాలు ఆకునమోని మల్లమ్మ


నిందితుడు చింతల వెంకటయ్య

**గోపాలపేట,మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామి అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంకటయ్య తో కలిసి భర్తను రోకలి బండతో కొట్టి హత్య చేసిన కేసులో నేరం రుజువవడంతో నేరస్తులైన ఆకునమోని మల్లమ్మ, చింతల వెంకటయ్యలకు జీవిత ఖైదుతో పాటు 14 వేల రూపాయలు జరిమానాను వనపర్తి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళ్ళితే గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన అకునమోని మల్లమ్మ తన అక్రమ సంబంధానికి భర్త బాలస్వామిని అడ్డు వస్తున్నాడని అక్రమ సంబంధం పెట్టుకున్న చింతల వెంకటయ్యతో కలిసి 2021 సంవత్సరంలో హత్య చేశారు.కొడుకు సాయి కుమార్ ఫిర్యాదు మేరకు అప్పటి గోపాలపేట ఎస్సై రామన్ గౌడ్ కేసు నమోదు చేయగా అప్పటి వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు.దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి నిందితులను రిమాండ్ కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ కృష్ణయ్య ఎస్సై నరేష్,వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ కె, సత్యం, కోర్టు కానిస్టేబుల్ రమేష్ ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్, గోపాల్ రెడ్డి వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం నేరస్తులపై నేరం నిరూపణ అయినందున గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునిత తీర్పు వెలువరించడం జరిగింది.ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందించిన ఎమ్మెల్యే




**కల్వకుర్తి, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కల్వకుర్తి ,వెల్దండ,చారకొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం 25 కేవీ ట్రాన్స్ఫార్మర్లను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్ తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజక వర్గ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



**మాడుగుల, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మాడుగుల మండలంలోని సుద్దపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలు పండించాలి, పంట మార్పిడి చేపట్టాలి అంటూ శాస్త్రవేత్త డాక్టర్ మురళి సూచించారు. అంతర పంటలు, మిశ్రమా పంటలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని పేర్కొంటూ, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి, జీవన ఎరువుల వాడకాన్ని పెంచాలి అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు పెంచాలి, రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి అంటూ రైతులకు మార్గదర్శకాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి, విస్తరణ అధికారులు జ్యోత్స్న, రాజేష్ నాయక్, గురు ప్రసాద్, భార్గవి, ప్రియాంక, వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు కావ్య, మిలింద్, ఆయిల్ పామ్ కోఆర్డినేటర్ విక్రమ్, రైతులు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, గ్యార వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్వకుర్తి కాంగ్రెస్ నేతల విస్తృత స్థాయి సమావేశం



**కల్వకుర్తి, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలిలి శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. జై భీమ్, జై బాపు జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంతో పాటు బ్లాక్ నూతన కార్యవర్గ నియామకాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. సభకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, ధారా సింగ్, రాష్ట్ర కార్పొరేషన్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సమావేశంలో పాల్గొంటారు. కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి రాజకీయ సమీకరణంలో ఈ సమావేశం కీలక భూమిక పోషించనుంది అని నేతలు అభిప్రాయపడ్డారు.

# నేటి సమాజానికి జర్నలిజం ఎంతో అవసరం ఉంది

--తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య
--జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ నిటారుగా నిలబడుతుంది -బండి విజయ్



**వనపర్తి,మే 29(నీలగిరి ఎక్స ప్రెస్):** టి డబ్ల్యూ జె ఎఫ్ వనపర్తి జిల్లా సన్నాహక సమావేశం గురువారం వనపర్తి పట్టణం తెలంగాణ గజిటెడ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్లు హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ నేటి సమాజానికి జర్నలిజం అనేది అవసరమని, జర్నలిస్టు అనేవారు రాజకీయ నాయకులకు వత్తాసు పలకడం కాదు ప్రజల పక్షాన, జర్నలిస్టుల పక్షాన నిజమైన జర్నలిస్టులు నిలబడాలని వారు అన్నారు. ఉపాధ్యక్షులు బండి విజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్గా పిలువబడే జర్నలిజం, నేడు సంఘాల రూపంలో ఏర్పడి కొంతమంది వ్యక్తులు కొన్ని సంఘాలు అధికార పార్టీలకు అమ్ముడపోతున్నాయని, ఫెడరేషన్ అనేది నిటారుగా నిలబడి జర్నలిస్టుల పక్షాన కొట్లాడుతుందని, ఈ జర్నలిస్టు ఫెడరేషన్ అనేది కులాలకు మతాలకు అతీతంగా పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబటి స్వామి, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ఆర్థిక కార్యదర్శి రామకృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షులు దశరథం ఉపాధ్యక్షులు హుస్సేన్, కార్యదర్శి శేఖర్,తో పాటు వివిధ మండలాల బాధ్యులు జర్నలిస్టు ఫెడరేషన్ లో నూతనంగా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణంలో పెబ్బేరు, పానుగల్ రహదారుల విస్తరణ పనులు ప్రారంభించండి


జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి,మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు, పాన్ గల్ వెళ్ళే రహదారుల విస్తరణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో రోడ్డు విస్తరణ పై సంబందించిన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు చాలా జాప్యం జరుగుతుందని, ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవన నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి టి.డి.ఎస్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్ లు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో నాలుగింతలు లాభం ఉంటుందని అందువల్ల టి.డి.ఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. టి.డి. ఆర్ అనేది భూమి కోల్పోయే యజమానులకు బాండ్ రూపంలో ఇప్పుడు మార్కెట్ విలువను బట్టి ఇస్తారని ఇది మార్కెట్ పెరిగే కొద్ది విలువ పెరుగుతూ నాలుగింతలు లాభం ఉంటుందని వివరించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. రోడ్డు విస్తరణ పనులు మాత్రం తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, రోడ్లు భవనాల కార్య నిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా జర్నలిజానికి శిక్షణే మూలస్తంభం

- నల్లమల్ల అడవుల్లో జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు




**అమ్రాబాద్, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్)** నల్లమల్ల అడవిలోని సుందర శాంత వాతావరణం పత్రికా వృత్తిలో నాణ్యత సాధించాలనే తపనతో ఒకేచోట కూడిన శతాధిక పాత్రికేయులు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం, అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోని అటవీశాఖ వనమాలిక వద్ద బుధవారం నుంచి జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి హాజరయ్యారు. ప్రారంభ ఉపన్యాసంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన జర్నలిజానికి శిక్షణ తరగతులు మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు. ఈ తరగతులను ములుగు జిల్లాలో ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల ప్రెస్ అకాడమీ నిర్ణయంతో నల్లమల్ల ప్రాంతాన్ని ఎంచుకున్నామని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 150 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని, రెండు సెషన్లలో శిక్షణా తరగతులు జరుగుతున్నాయని వివరించారు. వృత్తిపరంగా అవసరమైన అంశాలపై నిపుణుల చేత బోధన జరుగుతుందన్నారు. పాత్రికేయుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పదహారు పేజీలతో కూడిన పది పుస్తకాల కిట్టును అందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, విలేకరుల పాత్ర ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైందని, వారు స్థానిక సమస్యలను వెలికితీయడం ద్వారా ప్రజల మనోభావాలను పాలకుల దృష్టికి తీసుకెళ్తారన్నారు. పత్రికా వృత్తిలో నిబద్ధత, నిజాయితీ, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలు అలవర్చుకోవడంలో ఈ తరహా శిక్షణా తరగతులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. శిక్షణ ద్వారా సరికొత్త శైలి, సాంకేతికతను అవలంబించి పాత్రికేయులు నాణ్యతా జర్నలిస్టులుగా ఎదగాలని సూచించారు. అటవీశాఖ ఆర్గనైజర్ శ్వేత మాట్లాడుతూ, నల్లమల్ల అడవి ఇప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందని, లండన్, అమెరికా, ఆఫ్రికా దేశాల నుండి పర్యాటకులు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకొని సందర్శిస్తున్నారని తెలిపారు. ఇటీవల గవర్నర్ నిధులతో 32 మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి స్కిల్ ఇండియా ఆధ్వర్యంలో తగిన నైపుణ్యం కల్పించామని, దాని ద్వారా స్థానిక గిరిజన యువతికి ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయని వివరించారు. చెంచుల జీవితాల్లో సుస్థిర మార్పులు తీసుకురావడంలో అటవీశాఖ తన వంతు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్, విశాలాంధ్ర ఎడిటర్ ఆర్వీ రామారావు, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, పీయూడబ్ల్యూజే నేతలు సుదర్శన్ రెడ్డి, రాములు, మీడియా ప్రతినిధులు పూర్ణచంద్రరావు, శనేశ్వర రెడ్డి, ఓఎస్డీ రెహమాన్, స్థానిక నాయకులు సాయిబాబా, బొంత ప్రభాకర్, వెంకటయ్య, శ్రీధర్ లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణా తరగతులు జర్నలిస్టులకు వృత్తి పటిమను పెంపొందించడంతోపాటు, నూతన దిశగా తళుకుబండిగా మారే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.

# చైనీస్ విద్యార్థుల వీసాలపై ఫోకస్ పెట్టిన అమెరికా



న్యూయార్క్ మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
విదేశీ విద్యార్థుల వీసాలను అమెరికా తగ్గిస్తున్న విషయం తెలిసిందే. ఆ దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు చేసేవారి వీసాలను కూడా రద్దు చేసే ప్రణాళికలను అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా చైనీస్ విద్యార్థుల వీసాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు. చైనీస్ కమ్యూనిస్టు పార్టీతో లింకున్న విద్యార్థుల వీసాలను, క్లిష్టమైన రంగాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల వీసాలను కూడా రద్దు చేసే ఆలోచనలో ఉన్నట్లు అమెరికా మంత్రి వెల్లడించారు.చైనా నుంచి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్తుంటారు. అమెరికాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో చైనీయులు రెండో స్థానంలో ఉన్నారు. తొలి స్థానంలో భారతీయ విద్యార్థులు ఉన్నారు. 2023-2024 సంవత్సరంలో.. చైనా నుంచి 2 లక్షల 70 వేల మంది విద్యార్థులు అమెరికా చదువులకు వెళ్లారు. అమెరికాలో ఉన్న విదేశీ విద్యార్థుల్లో నాలుగోవంతు చైనీయులే ఉన్నారు. విదేశీ విద్యార్థులకు ఇంటర్వ్యూలను అమెరికా సర్కారు మంగళవారం రద్దు చేసింది. విద్యార్థుల వీసా మార్గదర్శకాలను కఠినతరం చేసింది. సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేస్తున్న వారిపై నిఘా పెంచేందుకు అమెరికా సర్కారు నిర్ణయించింది.

# భారత్‌లో 24 కోట్ల మంది ముస్లింలు గర్వంగా ఫీలవుతున్నారు

-అసదుద్దీన్ ఓవైసీ



న్యూఢిల్లీ మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న పాకిస్థాన్‌ను నిలదీసేందుకు భారత ఎంపీల బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సౌదీ అరేబియాకు వెళ్లిన బృందంలో ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ఉన్నారు. ఆయన అక్కడ మాట్లాడుతూ.. భారత్‌లో 24 కోట్ల మంది ముస్లింలు జీవిస్తున్నారని, ఇది గర్వకారణమన్నారు. భారత్‌లో ఎంతో మంది ఇస్లామిక్ పండితులు ఉన్నట్లు ఆయన చెప్పారు. తామే ముస్లిం దేశస్థులమని అరబ్ ప్రపంచాన్ని పాకిస్థాన్ తప్పుదోవ పట్టిస్తోందని, ఇండియా ముస్లింలకు వ్యతిరేకమన్న సంకేతాన్ని ఆ దేశం ఇస్తున్నదని ఆరోపించారు.ఇండియాలో 24 కోట్ల మంది ముస్లింలు ఉన్నారని, ఇక్కడ ఉన్న ఇస్లామిక్ పండితులు మరెక్కడా లేరన్నారు. అత్యుత్తమైన అరబిక్ భాషను మాట్లాడుతారని చెప్పారు. ముస్లిం దేశం కావడం వల్లే పాకిస్థాన్‌ను ఇండియా వేధిస్తున్నట్లు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అసదుద్దీన్ పేర్కొన్నారు. పాకిస్థాన్ ఒకవేళ ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం నిలిపివేస్తే, అప్పుడు దక్షిణాసియాలో స్థిరత్వం వస్తుందన్నారు.

# పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ వాయిదా



న్యూఢిల్లీ మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలైన గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, హర్యాణా, జమ్ము కశ్మీర్‌లో నేడు మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆ మాక్ డ్రిల్స్ వాయిదా పడ్డాయి . ఆపరేషన్ షీల్డ్ పేరుతో నిర్వహించాల్సిన ఈ మాక్ డ్రిల్స్‌ను కేంద్ర హోం శాఖ ఆదేశాలతో వాయిదా వేసినట్లు హర్యాణా ప్రభుత్వం వెల్లడించింది. పరిపాలనా కారణాల వల్ల ఈ మాక్ డ్రిల్స్ వాయిదా వేస్తున్నట్లు రాజస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. త్వరలో కొత్త తేదీలను ప్రకటిస్తామని తెలిపింది. ఇక జూన్ 3న మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నట్లు పంజాబ్ వెల్లడించింది.ఇదిలా ఉండగా పహల్గాం ఉగ్రదాడి అనంతరం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మే 7-8 తేదీల్లో దేశవ్యాప్తంగా సెక్యూరిటీ మాక్‌డ్రిల్స్ నిర్వహించిన విషయం తెలిసిందే. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలతో దేశవ్యాప్తంగా 244 జిల్లాలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, అలాగే కశ్మీర్, గుజరాత్, హర్యాణా, అస్సాం వంటి రాష్ట్రాల్లో ఈ డ్రిల్స్ జరిగాయి. యుద్ధ పరిస్థితుల్లో ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి అవగాహన కల్పించడం ఈ డ్రిల్స్ లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. 7వ తేదీ తర్వాత జరిగిన సైనిక ఘర్షణల కాలంలో సరిహద్దు రాష్ట్రాలపైనే పాకిస్థాన్ వైపు నుంచి కాల్పులు జరిగాయి. కంట్రోల్ రూముల నిర్వహణ, వైమానిక దాడుల హెచ్చరిక వ్యవస్థల పనితీరును మాక్ డ్రిల్ సందర్భంగా పరీక్షిస్తారు.

# కామన్ స్కూల్ సాధననే టిపిటిఎఫ్ ఎజెండా!

-బడి బాటను విజయవంతం చేయండి...
-విద్యార్థుల విద్యా ప్రమాణాలకు సాధనకు హామీ పడండి!!
-ఉపాధ్యాయులకు టీపీటీఎఫ్ పిలుపు...



హైదరాబాద్, మే 29(నీలగిరి ఎక్స్ ప్రెస్): కామన్ స్కూల్ విద్యా విధానం ను అమలు చేసినప్పుడు మాత్రమే విద్యా రంగంలో కొనసాగుతున్న అంతరాలు తొలగిపోతాయని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ అన్నారు. హైదరాబాద్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయం చెన్నుపాటి లక్ష్మయ్య భవన్ ఎదుట గురువారం (29.05.2025) న టీపీటీఎఫ్ పదకొండవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. అనిల్ కుమార్ సంఘం జెండాను ఎగురవేశారు.
అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. విద్యారంగానికి సరిపడా బడ్జెట్ ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సర్కారు బడులలో విద్యార్థులు తమ విలువైన భవిష్యత్తును నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికై టీచర్లు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తూనే విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని, బడి బాట కార్యక్రమమును విజయవంతం చేయాలని టీచర్లకు పిలుపునిచ్చారు.
తెలంగాణ సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన ఎన్ఈపీ పేదలకు విద్యను దూరం చేసేదిగా ఉందని విమర్శించారు. అది విద్యా ప్రయివేటీకరణను బలోపేతం చేసేదిగా ఉందన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ సీనియర్ నాయకులు టి.హనుమాండ్లు మాట్లాడుతూ సీనియర్ నాయకుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సంస్థ విధానాలను ఒక సైనికునిలాగా ముందుకు తీసుకు పోవడానికి ఫెడరేషన్ సభ్యులు ప్రయత్నం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కగార్ ఆపరేషన్ ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీ నాయకులతో శాంతి చర్చలు జరపాలని, ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని, ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని కోరారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు
దశాబ్దాలుగా టిపిటిఎఫ్ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ,విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. కామన్ స్కూలు స్థాపననే లక్ష్యంగా పనిచేస్తుందని తెలియజేశారు.
శాస్త్రీయ విద్యా విధానం, రాష్ట్రంలో ఉన్న పిల్లలందరికీ ఒకే రకమైన నాణ్యమైన విద్య అందేలా, ప్రభుత్వ ఆధీనంలోనే విద్య కొనసాగాలని పోరాడుతున్న సంస్థ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సి.హెచ్ రాములు, వై.అశోక్ కుమార్, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం. ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యదర్శి డి.రాజయ్య ఉపాధ్యాయ పత్రిక పూర్వ సంపాదకులు వి.ఆర్ శర్మ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, అధ్యక్షులు వెంకట ప్రసాద్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, రాష్ట్ర కౌన్సిలర్ రామానందయ్య, పి.సోమిరెడ్డి, వెంకట రమణ, కె.సీతారామశాస్త్రి, యం.సురేందర్ , యం.వెంకటేశ్వర్ రెడ్డి, కె.శివానంద్, యం.మాల కొండయ్య మరియు ఫెడరేషన్ సీనియర్ నాయకులు బి.అమరెందర్, జె.రాంచంద్రం బి.ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్చాల, జూపల్లి గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ





కల్వకుర్తి,మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో గర్భిణీ స్త్రీలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో మార్చాల గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పిఎసీఎస్ డైరెక్టర్ దేశం పుల్లారెడ్డి,మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, విజయ డైరీ అధ్యక్షులు కాంకల శ్రీశైలం , మాజీ ఎంపిటిసి సభ్యులు కడల సంతోస మల్లేశ్ ,మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు ,మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, మార్చాల ఆంజనేయులు, యువ నాయకులు వట్టేపు గణేష్, పెరుమల్ల కృష్ణ , గర్భిణీ స్త్రీలు మరియు ఆశ వర్కర్లు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతయ్య, శ్రీరాములు, సైదులు గౌడ్, సైదులు నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు. ప్రశాంత్, మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పల వెంకటేష్ యువసేన, మున్నా నాయక్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# అమర్‌నాథ్ యాత్రకు భారీ బందోబస్తు..

## 42 వేల మంది భద్రతా సిబ్బంది మోహరింపు



న్యూఢిల్లీ మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమర్‌నాథ్ యాత్ర కు సమయం ఆసన్నమైంది. జూలై 3వ తేదీ నుంచి ఆగస్టు 9వ తేదీ వరకు ఆ యాత్ర జరగనున్నది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో భారీ భద్రతను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకున్నది. కేంద్ర సాయుధ పోలీసు దళాలకు(సీఏపీఎఫ్) చెందిన సుమారు 580 కంపెనీల సిబ్బందిని మోహరించనున్నారు. అంటే సుమారు 42 వేల మంది భద్రతా సిబ్బంది అమర్‌నాథ్ రూట్లో విధులను నిర్వర్తించనున్నారు.ఇప్పటికే 424 కంపెనీల బలగాలను కేంద్ర పాలిత ప్రాంతానికి పంపించారు. ఇక మిగితా 80 కంపెనీల దళాలు ఆపరేషన్ సింధూర్ సమయంలో అక్కడకు పంపారు. వాళ్లను కూడా వివిధ లొకేషన్లకు మార్చుతున్నట్లు చెప్పారు. అమర్‌నాథ్ యాత్రికులకు పూర్తి స్థాయి రక్షణ కల్పిస్తున్నట్లు కేంద్ర బలగాలు పేర్కొన్నాయి. తక్షణమే కేంద్ర బలగాలు జమ్మూకశ్మీర్‌లో పొజిషన్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు కేంద్ర హోంశాఖ అధికారులు తెలిపారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భద్రతను పటిష్టం చేస్తున్నారు. సీఏపీఎఫ్‌కు చెందిన అయిదు కంపెనీల్లో సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్బీ ఉన్నాయి. గురువారం జమ్మూ విజిట్ సమయంలో భద్రతాను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సమీక్షించనున్నారు. సీఆర్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ ఇప్పటికే అమర్‌నాథ్ యాత్రపై సమీక్ష నిర్వహించారు. బీఎస్ఎఫ్ డీజీ దల్జిత్ సింగ్ చౌదరీ కూడా త్వరలో సమీక్ష నిర్వహించనున్నారు. అమర్‌నాథ్ యాత్రకు రెండు మార్గాల్లో వెళ్తారు. అనంత్‌నాగ్ జిల్లాలోని పెహల్గామ్ దారి 48 కిలోమీటర్లు ఉంటుంది. ఇక గందేర్‌బల్ జిల్లాలోని బల్తాల్ రూట్‌లో 14 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది.

# నిప్పుతో పుతిన్ చెలగాటం రష్యా అధ్యక్షుడిపై ట్రంప్ ఫైర్



వాషింగ్టన్, ఎమే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఉక్రెయిన్‌పై కాల్పుల విరమణ చర్చలకు రష్యా నిరాకరిస్తుండటం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'మీరు నిప్పుతో చెలగాటం అడుతున్నారని' ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను విమర్శించారు. ఉక్రెయిన్ ఈశాన్య ప్రాంతంలో దాడులకు రష్యా మిలిటరీ సన్నాహాలను ఉధృతం చేయడాన్ని ఆయన ప్రస్తావిస్తూ 'నేను లేకపోతే రష్యాలో ఇప్పటికే పలు దుర్ఘటనలు జరిగి ఉండేవి.పుతిన్ గ్రహించని విషయం ఏమిటంటే అది నిజంగా చెడ్డది. అతను నిప్పుతో చెలగాటం ఆడుతున్నారు' అని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. దీనికి రష్యా మాజీ అధ్యక్షుడు, పుతిన్ సన్నిహితుడు దిమిత్రి మెద్వెదేవ్ ప్రతిస్పందిస్తూ ట్రంప్‌ను తీవ్రంగా విమర్శించారు. నిజమైన చెడు ఫలితం మూడవ ప్రపంచయుద్ధం మాత్రమేనని అన్నారు.

### రాతపూర్వక హామీ కోరుతున్న పుతిన్

ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పాలనుకునే వారికి పుతిన్ కొన్ని షరతులు పెడుతున్నారు. నాటో కూటమిని విస్తరించబోమని రాతపూర్వక హామీని పుతిన్ కోరుకుంటున్నారని రాయిటర్స్ సంస్థ వెల్లడించింది.

# బిజినెస్


# ఆ విషయంలో చైనాను అధిగమించిన భారత్.. ఎగుమతుల్లో రికార్డుల వరద

## లాభాల్లోకి స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 320 పాయింట్లు జంప్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత మార్కెట్లు ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. చివరి సెషన్‌లో పుంజుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,591.03 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,106.98 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,816.89 పాయింట్ల గరిష్టానికి చేరింది. చివరకు 320.70 పాయింట్లు పెరిగి.. 81,633.02 వద్ద ముగిసింది. నిఫ్టీ 81.15 పాయింట్లు పెరిగి 24,833.60 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 1,751 షేర్లు లాభపడగా.. 1,748 షేర్లు పతనమయ్యాయి.నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, ఎక్స్‌టర్నల్, ట్రెంట్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, విప్రో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐచర్ మోటార్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్ లాభాల్లో కొనసాగగా.. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్, భారత్ ఎలక్ట్రికల్, జియో ఫైనాన్షియల్, బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైన్సాన్స్, అపోలో హాస్పిటల్స్, ఏషియన్ పేయింట్స్ తదితర షేర్లు నష్టపోయాయి. నిఫ్టీ రియాల్టీ 1.2 శాతం పెరిగింది. మెటల్ .08శాతం, ఐటీ, ఫార్మా 0.5శాతం వృద్ధిని నమోదు చేశాయి. పీఎస్‌యూ బ్యాంక్ 0.8శాతం తగ్గింది. ఎఫ్ఎంసీజీ 0.6శాతం పతనమైంది.

ఐఫోన్ ఎగుమతుల్లో భారతదేశం చైనాను అధిగమించింది. ముఖ్యంగా అమెరికాలో భారతదేశంలో ఉత్పత్తి చేసిన ఐఫోన్ ప్రొడెక్ట్స్‌కు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని నివేదికల్లో ఈ విషయం వెల్లడైంది. భారతదేశంలో ఐఫోన్ ప్రొడెక్ట్స్ ఎగుమతులు సంవత్సరానికి 76 శాతం వృద్ధిని సాధించాయి. ఈ అభివృద్ధికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా ఉత్పత్తులపై విధించిన 30 శాతం పరస్పర సుంకం కారణమని నిపుణులు స్పష్టం చేస్తుంది. ట్రంప్ నిర్ణయంతో భారతదేశం నుంచి అమెరికన్ మార్కెట్‌కు ఐఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. భారతదేశం ఏప్రిల్‌లో దాదాపు 3 మిలియన్ ఐఫోన్‌లను (లేదా 30 లక్షల యూనిట్లు) అమెరికాకు ఎగుమతి చేసింది అయితే చైనా నుంచి ఈ షిప్‌మెంట్‌లు కేవలం 9,00,000 యూనిట్లు మాత్రమే ఉన్నాయి. 2020లో కోవిడ్ మహమ్మారి కారణంగా




ఎక్స్‌పోర్ట్ చెయిన్‌లో ఏర్పడిన అంతరాయాల దృష్ట్యా ఆపిల్ చైనా బయటి దేశాల్లో తయారీ కార్యకలాపాలను స్థాపించాలని నిర్ణయం తీసుకుంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న భారత్ దేశంలో ఐఫోన్ ఉత్పత్తుల తయారీకు ప్రత్యేక సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో చైనా తర్వాత ఐఫోన్ ఉత్పత్తికి దేశాన్ని రెండవ అతిపెద్ద కేంద్రంగా నిలిపింది. అలాగే ఏప్రిల్ 2 నుంచి అమెరికాలో చైనా నుంచి ఐఫోన్‌లపై అమలు చేసిన 30 శాతం సుంకం భారతదేశంతో పాటు ఇతర దేశాల నుండి దిగుమతులపై మరింత అనుకూలమైన 10 శాతం సుంకానికి భిన్నంగా ఉంటుందని నిపునులు చెబుతున్నారు. జూన్ త్రైమాసికం నుంచి భారతదేశంలో తయారైన ఐఫోన్‌లు యూఎస్ మార్కెట్లో అందుబాటులో ఉంటాయని ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ ఇటీవల ధ్రువీకరించారు. అయితే ఆశాజనకమైన వృద్ధి ఉన్నప్పటికీ ప్రస్తుత పెరుగుదల స్వల్పకాలికం కావచ్చని పరిశోధన సంస్థలు హెచ్చరిస్తున్నాయి. యూఎస్ ఐఫోన్‌ల డిమాండ్ ప్రతి త్రైమాసికంలో 20 మిలియన్ యూనిట్ల వరకు ఉంది. కానీ భారతదేశం 2026 వరకు ఈ లక్ష్యాన్ని చేరుకోకపోవచ్చని చెబుతున్నారు. ఆపిల్ భారతదేశంలో దాని తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి కృషి చేస్తుండగా ఉత్పత్తి ఎంత పెరగవచ్చనే దానిపై పలు పరిమితులు ఉండడం గమనార్హం.

## గుడ్ న్యూస్.. తగ్గుతోన్న బంగారం ధరలు..!

### తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే..

పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కొంత మేర తగ్గుతూ వచ్చాయి.. అనంతరం మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి.. ఇటీవల 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 98వేల వరకు చేరుకున్నాయి.. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. మే 29 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 97,470 ఉండగా.. 22 క్యారెట్ల ధర 89,340 లుగా ఉంది.. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర తగ్గింది. వెండి కిలో ధర రూ.100 తగ్గింది.. రూ.99,900 లుగా ఉంది.



### బంగారం, వెండి ధరలు..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,470గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,340లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,10,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,470గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,340లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,10,900 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,620గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,490లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.99,900లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,470, 22 క్యారెట్ల ధర రూ.89,340 గా ఉంది. వెండి ధర కిలో రూ.99,900లుగా ఉంది.


చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.97,470, 22 క్యారెట్ల ధర రూ.89,340 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,900లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.97,470, 22 క్యారెట్ల ధర రూ.89,340 గా ఉంది. వెండి ధర కిలో రూ.99,900లుగా ఉంది.

# స్పోర్ట్స్

## ఫైనల్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు..

### పంజాబ్‌పై ఘన విజయం



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెరిసింది. ఐపీఎల్ 2025 ఫైనల్‌కు చేరిన తొలి జట్టుగా నిలిచింది. టోర్నీ ఆరంభం నుంచి అద్భుతంగా రాణిస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కీలకమైన మ్యాచ్‌లో కూడా సత్తా చాటింది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ విభాగాల్లో రాణించి పంజాబ్ కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. ఏకంగా 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ముల్లాన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి . ఈ మ్యాచ్‌లో ఓడిన పంజాబ్ కింగ్స్ జట్టుకు మరో క్వాలిఫయర్ మ్యాచ్ ఆడే అవకాశం ఉంది (%ఖ్రూా% 2025).టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్‌కు దిగింది. బౌలింగ్‌కు పూర్తిగా అనుకూలిస్తున్న పిచ్‌పై పంజాబ్ బ్యాటర్లు తేలిపోయారు. భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నించి వికెట్లు పారేసుకున్నారు. అందరూ విఫలమయ్యారు. మార్కస్ స్టోయినిస్ (26) తప్ప మరెవ్వరూ 20 పరుగులు కూడా చేయలేదు. దీంతో పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు ఆలౌటైంది. బెంగళూరు ముందు స్వల్ప టార్గెట్ మాత్రమే ఉంచింది.బెంగళూరు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. పరుగులు రాకుండా నియంత్రించి క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టారు. సుయాష్ శర్మ, హాజెల్‌వుడ్ మూడేసి వికెట్లు పడగొట్టారు. యశ్ దయాల్ రెండు వికెట్లు తీశాడు. భువనేశ్వర్ కుమార్, షెప్పర్డ్ ఒక్కో వికెట్ తీశారు. 102 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీని ఆరంభంలో పంజాబ్ బౌలర్లు కాస్త కంగారు పెట్టారు. కీలక కోహ్లీ (12) వికెట్‌ను త్వరగానే పడగొట్టారు. కోహ్లీ అవుటైనా మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (56) మాత్రం తన ఫామ్‌ను కొనసాగించాడు. ఈ సీజన్‌లో నాలుగో హాఫ్ సెంచరీ సాధించాడు. ఫోర్లు, సిక్స్‌లతో హోరెత్తించాడు. అతడికి మయాంక్ అగర్వాల్ (19) కూడా సహకరించాడు. దీంతో ఆర్సీబీ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి పంజాబ్ నిర్దేశించిన టార్గెట్‌ను 10 ఓవర్లలోనే ఛేదించింది. నేరుగా ఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య ఎలిమినేటర్ జరగనుంది. ఆ మ్యాచ్‌లో గెలిచే జట్టుతో ఆదివారం జరిగబోయే క్వాలిఫయర్-2లో పంజాబ్ తలపడనుంది. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది.

## గుజరాత్ X ముంబై.. నేడు ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్

**ముల్లాన్‌పూర్**

ఐపీఎల్‌లో మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. శుక్రవారం ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరుగనుంది. లీగ్ దశలో మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన ఈ రెండు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఒకానొక దశలో అగ్రస్థానంలో నిలుస్తుందనుకున్న గుజరాత్ ఆఖర్లో వరుస మ్యాచ్‌ల్లో ఓటములతో మూడో స్థానానికి పరిమితమైంది. మరోవైపు లీగ్ ప్రారంభంలో వరుస ఓటములతో ఈసారి నిరాశపరుస్తుందా అనుకున్న ఐదు సార్లు చాంపియన్ ముంబై అద్భుతంగా పుంజుకుంది.




అయితే ఇరు జట్లలో కీలక ప్లేయర్లు వైదొలుగడంతో తుది జట్ల కూరుపై ఆసక్తి నెలకొన్నది.ముఖ్యంగా గుజరాత్ బ్యాటింగ్‌కు వెన్నెముకలా నిలిచిన ఇంగ్లండ్ హార్డ్‌హిట్టర్ జోస్ బట్లర్ లేని లోటును భర్తీ చేయడం కష్టంగా కనిపిస్తున్నది. పటిష్ట బౌలింగ్ లైనప్ ఉన్న ముంబైని ఎదుర్కోవడం గుజరాత్‌కు కష్టమే. గిల్, సుదర్శన్‌లో ఏ ఒక్కరూ విఫలమైనా గుజరాత్ కుప్పకూలడం ఖాయం. రికార్డు స్థాయిలో ఆరో టైటిల్‌పై కన్నేసిన ముంబై..గుజరాత్‌ను నాకౌట్ చేసి ముందంజ వేయాలని చూస్తున్నది. జాతీయ జట్ల తరఫున ఆడేందుకు ఇప్పటికే రికల్టన్, విల్ జాక్స్ ఇంగ్లండ్‌కు బయల్దేరి వెళ్లగా వారి స్థానాలను బెయిర్‌స్టో, రిచర్డ్ గ్లిసన్, చరిత అసలంక ఏ మేరకు భర్తీ చేస్తారో చూడాలి.

## ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్.. మూడు మ్యాచ్‌లు ఆ మైదానంలోనే..!



ముక్కోణపు వన్డే సిరీస్ ఛాంపియన్‌గా నిలిచిన భారత మహిళల జట్టు మరో సిరీస్‌కు సిద్ధమవుతోంది. అది కూడా స్వదేశంలో బలమైన ఆస్ట్రేలియా ను హర్మన్‌ప్రీత్ కౌర్ సేనతో తలపడనుంది. మూడు వన్డేల సిరీస్ కోసం ఆసీస్ బృందం సెప్టెంబర్‌లో భారత్‌కు రానుంది. ఈ మేరకు గురువారం బీసీసీఐ షెడ్యూల్ విడుదల చేసింది.పర్యాటక ఆస్ట్రేలియాతో సెప్టెంబర్ 14న టీమిండియా తొలి వన్డే ఆడనుంది. ఆ తర్వాత 17న రెండో వన్డే, 20న మూడో వన్డేలు నిర్వహించనున్నారు. ఈ మూడు మ్యాచ్‌లు కూడా చెన్నైలోని చిదంబరం మైదానంలోనే జరుగున్నాయి. నిరుడు డిసెంబర్‌లో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. అయితే.. మూడు వన్డేల సిరీస్‌లో ఆసీస్ జోరు చూపించి టీమిండియాను వైట్‌వాష్ చేసింది. సొంతగడ్డపై సెప్టెంబర్‌లో జరుగబోయే వన్డే వరల్డ్ కప్ సన్నద్ధతగా టీమిండియాకు ఈ సిరీస్ ఎంతో ఉపయోగపడనుంది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 29 నుంచి ఆక్టోబర్ 26 వరకూ వరల్డ్ కప్ టోర్నీ జరుగనుంది.మరోవైపు పురుషుల జట్టు కూడా వరుస సిరీస్‌లతో బిజీగా ఉండనుంది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ముగియగానే స్వదేశంలో ఆస్ట్రేలియా ఏ జట్టుతో సెప్టెంబర్‌లో రెండు అనధికారిక నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లకు లక్నో వేదికగా జరుగనుండగా.. తదుపరి మూడు వన్డేలు కాన్పూర్‌లో నిర్వహించనున్నారు. అనంతరం.. దక్షిణాఫ్రికా ఏ జట్టుతో రెండు టెస్టులు.. ఆపై మూడు వన్డే మ్యాచ్‌లకు బెంగళూరులోని చిన్నస్వామి స్వామి స్టేడియం వేదిక కానుంది.